# మాస్ట్రో ఆఫ్ సైన్స్ సెమినార్ శ్రీనివాస్



## పిల్లల స్నేహం, తల్లితండ్రుల ఆశయాలకు మార్గం - సైన్స్ ఫ్రెండ్

ఆయన పేరు చిబితే విద్యార్థులలో ఉత్సాహం, ఉత్తేజం ఉరకలేస్తాయి. స్ఫూర్తినమున్నతమవుతుంది. ఆయన శ్వాస సైన్సు, ఆయన ధ్యాస సైన్స్.. ఆయన జీవిస్తున్నదే సైన్స్‌ను పిల్లల మనసులలో జీవింపజేయడం కోసం పుస్తకం చూసి చదివేయడం, బట్టీ పట్టి మార్కులు తెచ్చుకోవడం ర్యాంకుల వరకు పనికొస్తుంది తప్ప విద్యార్థిని శాస్త్రవేత్తగా తీర్చిదిద్దలేదనేది ఆయన ప్రగాఢ విశ్వసం. పిల్లల చిన్ని మెదళ్లలో ఆలోచన అనే విత్తనాన్ని నాటితే అది వివేకమనే మహావృక్షంగా ఎదుగుతుందనేది ఆయన నిమ్మిన మార్గం. ఆ మార్గంలోనే ఆయన నిరంతరం శ్రమిస్తున్నారు. ఎప్పటికైనా తన మదిలోని ఆలోచనలకు, తన ఆశలకు, ఆశయాలకు అనుగుణమైన తరాన్ని తయారు చేయాలన్నదే ఆయన లక్ష్యం. తెలుగు విద్యార్థుల నుంచి ఒక నోబెల్ విజేతను తయారు చేయడం ఆయన ఆశయం. ఆయన మరెవరో కాదు... ఇవాళ రాష్ట్రంలోని అనేక విద్యార్థుల రోల్‌మోడల్, స్ఫూర్తి ప్రదాత ఎస్.జి.శ్రీనివాస్.

లక్షల కంటే లక్ష్యం గొప్పదని భావించే ఈ యువమేధావి విద్యార్థులను శాస్త్రవేత్తలుగా, తార్కిక సంపన్నులుగా తీర్చిదిద్దే ధ్యేయానికి అంకితమయ్యారు. హైస్కూల్ విద్యార్థులకు లెర్నింగ్ బై మీనింగ్ అనే గొప్ప మోటివేషన్ ప్రోగ్రాంను ఆయన రూపొందించుకుని వర్క్‌షాప్స్ నిర్వహిస్తున్నారు. ఆయన ఒక ఉన్నతమైన స్వప్నాన్ని దర్శించారు. దానిని సాకారం చేసుకునేందుకు అనుక్షణం శ్రమిస్తున్నారు. ఇందుకోసం ఎంతో త్యాగం చేశారు. సంపాదించిన ఆస్తిపాస్తులను, వ్యక్తిగత జీవితాన్ని కూడా త్యజించి భావి తరాన్ని తీర్చిదిద్దేందుకు అనుక్షణం తపించే ఒక సైన్సు మహర్షిగా ఆయన కనిపిస్తారు. ఆయన వాక్కు వేదమై ధ్వనిస్తుంది. "ప్రతి విద్యార్థిలోనూ సంకల్పశక్తి జాగృతం అవుతుంది. ప్రతి సలహా మంత్రమై విద్యార్థి లేత మనసును అవహిస్తుంది. శాస్త్రీయమైన యోచన కలిగిన వివేకశీలిగా తీర్చిదిద్దుతుంది" అని కూడా ఉందని అనేకమంది విద్యార్థులకు తెలియదు. తమ పిల్లలు ఏం చదవాలి, ఎలా చదవాలి, ఏం కావాలనే విషయం తల్లి దండ్రులకూ తెలియదు. అసలు మీరు ఎందుకు చదువుతున్నారని సూటిగా పిల్లల్ని అడిగితే చాలామంది సరైన సమాధానం చెప్పలేరు. ఇలాంటి పరిస్థితులలో విద్యార్థులకు సరైన మార్గదర్శనం, దిశానిర్దేశనం చేయడం ఎంత అవసరమో ఇట్టే అర్థమవుతుంది. ఆ బాధ్యతను భుజస్కంధాలపై వేసుకున్న శ్రీనివాస్ భావితరాన్ని శాస్త్రీయపథం వైపు నడిపించే చుక్కాని అవుతున్నారు. ఏం చదివినా పూర్తి పరిజ్ఞానంతో, అవగాహనతో చదవాలనేది ఆయన వర్క్‌షాప్స్‌లో చెప్పే ముఖ్యమైన మాట. కేవలం ఏదాదిన్నర వ్యవధిలో ఆయన సుమారు 250 పాఠశాలల్లో సెమినార్స్ నిర్వహించారు. దాదాపు లక్షన్నర మంది విద్యార్థులతో మాట్లాడారు. ఆయన సెమినార్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థీ ఎంతో స్ఫూర్తిని పొందడం తథ్యం. విద్యాసంస్థలు, తల్లిదండ్రులు ప్రతి విద్యార్థినీ శ్రీనివాస్ సెమినార్‌కు ముందు, ఆ తర్వాత అనే ప్రాతిపదికన ఎసెస్ చేయగల్గిన స్థాయిలో విద్యార్థుల పురోగతి ఉంటుందనడం అతిశయోక్తి కాదు.

## యంగ్ ఎఛీవర్.... ఎ న్యూకాన్సెప్ట్

ఒక మనిషి 30 లేదా 40 సంవత్సరాల వయసు వచ్చేసరికి జీవితంలో స్థిరపడ్డాడనుకుందాం. జీవనకాలమే 60 లేదా 70 ఏళ్ళు. ఇక ఆ మనిషి సాధించేది మాత్రం ఏముంటుంది? అందుకే యంగ్ ఏఛీవర్స్ కావాలి, అంటే 20 ఏళ్ళ వయసుకే జీవితంలో స్థిరపడే స్థాయికి చేరుకోవాలి. ఉదాహరణకు సచిన్ టెండుల్కర్‌లా! మీ పిల్లలను యంగ్ ఏఛీవర్స్‌గా మార్చేందుకు కంకణబద్ధులు కావాలంటూ శ్రీనివాస్ ప్రతి తల్లిదండ్రులకూ పదేపదే చేబుతున్నారు. ప్రతి విద్యార్థి జీవితం ప్రయోజనాత్మకం కావాలన్నదే ఆయన లక్ష్యం. నేర్చుకున్న ప్రతి అంశంపైనా సమగ్ర అవగాహన ఉండాలని, ప్రతి విషయంలోనూ తార్కిక పరిజ్ఞానం ఉండాలని ఆయన చెబుతుంటారు. పదేపదే ఈ అంశంపై మోటివేట్ చేస్తారు. విద్యార్థులలోని సృజనాత్మక శక్తి, తార్కిక శక్తి ఉద్దీపనమయ్యేలా పలు ప్రశ్నలతో ఆయన ఇంటరాక్ట్ అవుతారు. ఒక్క సెమినార్ నిర్వహిస్తే ఆ ఇంపాక్ట్ కొన్ని సంవత్సరాలు ఉండేలా తనదైన ముద్రవేయడం శ్రీనివాస్ ప్రత్యేకత. www.scientificstudents.com పేరుతో నిర్వహించే ఈ సైట్‌లో ఆయన సెమినార్ల సమగ్ర సమాచారం కూడా నిక్షిప్తమై ఉంది. విద్యార్థులు ఈ సైట్‌ను తప్పనిసరిగా చూడాలి. సెమినార్ నిర్వహణ కోసం శ్రీనివాస్‌ను కాంటాక్ట్ చేయదల్చిన వారు 9618061947 మొబైల్ నెంబర్లో సంప్రదించవచ్చు.